# చంచల్‌గూడ జైలులో వైద్య శిబిరం

## క్యాన్సర్‌పై అవగాహన కల్పించిన ఎంఎన్‌జే దవాఖాన వైద్యులు



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న వైద్యురాలు

క్రైంబ్యూరో, నమస్తేతెలంగాణ: ఎంఎన్‌జే వైద్యులు క్యాన్సర్ వ్యాధిపై చంచల్‌గూడ జైలులోని ఖైదీలకు సోమవారం అవగాహన కల్పించారు. క్యాన్సర్ వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధిని ఎలా గుర్తించడం, నివారణ చర్యలను వివరించారు. ఈ శిబిరంలో దాదాపు 800 మంది ఖైదీలు పాల్గొన్నారు. కార్యక్రమంలో చంచల్‌గూడ జైలు డిప్యూటీ సూపరింటెండెంట్ సి.శంకరయ్య, ఎంఎన్‌జే వైద్యులు ఉషారాణి, పేషెంట్ కౌన్సెలర్లు శిల్పా, శ్రీలత, జైలు అధికారులు విశ్వేశ్వర్‌రెడ్డి, డాక్టర్ రమణ స్వామి, డాక్టర్ రవికుమార్, వెంకటేశం, జలందర్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

హైదరాబాద్ Tue, 27 September 2016
epaper.namasthetelangaana.com//c/13516557